# North South Foundation - Tanuku Chapter

Organized by: Chowdary Spinners Ltd, 1-168, Chivatam - 534 216, Tanuku, W.G. Dt.

## PRESS NOTE

Dt: 22nd December, 2013

### అంశం : గోదావరి జిల్లాల విద్యార్థులకు నార్త్ సౌత్ ఫౌండేషన్ వారి ఉపకార వేతనాల పంపిణీ

విషయం : 22-12-2013 ఆదివారం నాడు నార్త్ సౌత్ ఫౌండేషన్ తణుకు శాఖ వారు 26మంది విద్యార్థిని విద్యార్థులకు 2.44 లక్షల రూపాయల ఉపకార వేతనాల చెక్కులను పద్మశ్రీ డా॥ ఎమ్. ఆర్. రాజు గారి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ 26 మందిలో 12 మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రు॥లు 15,000/- మరియు 14 మంది పాలిటెక్నిక్ విద్యార్థులకు రు॥లు 5,000/- చొప్పన ఇవ్వడం జరిగినది. ఈ విద్యార్థులకు చదువు పూర్తయ్యే వరకు ప్రతి యేటా పై మొత్తాలను ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భముగా జరిగిన సభకు ముఖ్య అతిదిగా వ్యవహరించిన పద్మశ్రీ డా॥ ఎమ్.ఆర్. రాజుగారు విద్యార్థులను మరియు ఆహుతులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి వాతావరణం సృష్టించుకొని మనం ఎదుగుతూ చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా మనతో అభివృద్ధి చేయాలని సూచించారు. చౌదరి స్పిన్నర్స్ లిమిటెడ్ వారు నిర్వహిస్తున్నటు వంటి నార్త్ సౌత్ ఫౌండేషన్ తణుకు శాఖ చేసిన కృషిని వారు ప్రత్యేకంగా అబినందించారు.

నార్త్ సౌత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీచిట్టూరి వెంకటరత్నంగారు విద్యార్థులకు ప్రేరణనిచ్చే ప్రసంగం చేశారు. జార్ఖండ్ రాష్ట్రంలో వెనుకబడిన వర్గానికి చెందిన అమ్మాయిలు స్పెయిన్ దేశానికి వెళ్ళి ఫుట్‌బాల్ ఛాంఫియన్‌షిప్ గెలిచిన వైనాన్ని వీడియో ద్వారా ప్రదర్శించగా ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులు స్పందించి నార్త్ సౌత్ ఫౌండేషన్ ఇచ్చిన చేయూతతో మేము కూడా విజయం సాదించి మాతర్వాత తరాల వారికి మార్గదర్శకంగా ఉంటామని ప్రమాణం చేశారు. నార్త్ సౌత్ ఫౌండేషన్ భారతదేశం నలుమూలలా 25శాఖల ద్వారా 2012వ సంవత్సరానికి 2,037 ఉపకారవేతనాలను 2కోట్ల రూపాయల ఖర్చుతో పంపిణీచేయడం జరిగినది అలాగే 2013 సంవత్సరానికి 2 కోట్ల 50లక్షల రూపాయలతో 2,500 ఉపకార వేతనాలను పంపిణీ చేయాలని నిశ్చయంచుకున్నామని దానిలో భాగంగానే తణుకు శాఖ ద్వారా 2.44 లక్షలను 26మంది విద్యార్థులకు అందించామని తెలియజేశారు. నార్త్‌సౌత్ ఫౌండేషన్ అమెరికా శాఖల ద్వారా అక్కడ ఉన్న భారతీయ సంతతి చిన్నారులకు మేలు చేకూరెటటువంటి ఆంగ్ల భాషా స్పెల్లింగ్ పోటీలు మరియు ఇతర కార్యకళాపాలను ప్రతియేటా ఏర్పాటు చేస్తూ వాటిద్వారా వసూలు చేసిన మిగులు మొత్తాలను మరియు ఇతర విరాళాల ద్వారా ఈ ఉపకార వేతనాలకు కావాల్సిన సొమ్మును సమకూరుస్తున్నామని తెలియజేశారు. అనంతరం నార్త్ సౌత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా॥ చిట్టూరి వెంకటరత్నం గారి విశేష కృషి ద్వారా చేస్తున్న ఈ మహోన్నత కార్యక్రమాన్ని అబినందిస్తూ డా॥ ఎమ్. ఆర్. రాజుగారు మరియు శ్రీ చిట్టూరి ప్రసాద్ చౌదరి గార్లు వారిని దుశ్శాలువాతో సత్కరించారు.

తణుకు ఛాప్టర్ కౌన్సిలర్ మరియు చౌదరి స్పిన్నర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ చిట్టూరి ప్రసాద్ చౌదరి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం తణుకు శాఖ ద్వారా 50 మందికి పైగా విద్యార్థులకు ఈ ఉపకార వేతనాలను అందిచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఈసందర్భంగా పద్మశ్రీ డా॥ ఎమ్.ఆర్. రాజు గారు నిర్వహిస్తున్న గాంధీ మెమోరియల్ ట్రస్ట్‌కు రు॥లు 10,000 ను చౌదరి స్పిన్నర్స్ సంస్థ తరపున విరాళంగా సంస్థ డైరెక్టర్ శ్రీ నందింగం సుదాకర్ గారు అందజేశారు.

ఈ కార్యక్రమానికి పురప్రముఖులు మల్లిన రామచంద్రరావు, చిలూకూరి విశ్వేశ్వరరావు, కుదప రఘునాయకులు, గుబ్బల తమ్మయ్య, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, డా॥ వత్సవాయి వెంకటరాజు మరియు ఇతర అతిదులు, చౌదరి స్పిన్నర్స్ సంస్థ ఉద్యోగస్థులు, ఉపకార వేతనాలు అందుకొన్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫోటో :
1. ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులతో పద్మశ్రీ డా॥ ఎమ్.ఆర్. రాజు, డా॥ చిట్టూరి వెంకటరత్నం, శ్రీచిట్టూరి ప్రసాద్ చౌదరి
2. NSF వ్యవస్థాపకులు చిట్టూరి వెంకటరత్నం గారిని సన్మానిస్తున్న పద్మశ్రీ డా॥ ఎమ్.ఆర్. రాజు, శ్రీచిట్టూరి ప్రసాద్ చౌదరి

శ్రీచిట్టూరి ప్రసాద్ చౌదరి
నార్త్ సౌత్ ఫౌండేషన్ - తణుకు శాఖ కౌన్సిలర్